
# అక్క-తమ్ముడు

చాలాచాలా కాలం క్రిందట అడవి పక్కన పల్లెటూళ్లో ఒక పిల్లవాడు ఉండేవాడు. ఆ కుదురైన కుర్రాడికి చక్కనిచుక్కలాంటి ఒక అక్క ఉండేది. పాపం ఈ అక్కా - తమ్ముళ్లకి తల్లీతండ్రీ వీళ్ల చిన్నప్పుడే కరువైపోయారు. అందువల్ల, ఆఅక్కా తమ్ముడూ వాళ్ళ తల్లీ తండ్రీ చచ్చిపోయిన ఆ చిన్న పూరిగుడిసెలోనే ఉంటూ ఎలాగో కాలక్షేపం చేస్తున్నారు. ఒక నాడా కుర్రాడు అడవికి బయలుదేరుతూ ఉండగా, వాడి అక్క చక్కా వచ్చి, "చిట్టితమ్ముడూ! అడవిలో ఎక్కడైనాసరే, నీళ్లు తాగుతూన్న ఉడతగనక నీకు కనిపిస్తే, దాని మీద మాత్రం బాణం వేయబోకు సుమా!" అని హెచ్చరించి పంపించింది. ఆ కుర్రవాడు విల్లూ, అమ్ములూ తీసుకుని అడవికి వెళ్ళిపోయాడు.

"సింహగురు"

అడవిలో నడిచి పోగాపోగా దారిలో కిచకిచలాడుతూ పోతున్న ఒక ఉడతగొంతు వినిపించింది. వెంటనే ఆ కుర్రాడు దానికి గురి చూచి, బాణం వదిలాడు. ఉడత చావలేదు గాని, ప్రక్కన ఎక్కడో నీళ్లలో పడినట్టు మాత్రం చప్పుడు వినిపించింది. అక్కడికి పోయిచూసే సరికి ఆ చెట్లచాటున ఉన్న చెరువులో నీటిమీద తన బాణం తేలుతూ ఉండటం చూశాడు. వెంటనే బట్టలువిప్పి గట్టునబెట్టి, గభాల్న చెరువులో దూకి ఈదడం మొదలుపెట్టాడు. కాని, తీరా బాణం దగ్గిరికి చేరుకున్న సమయంలో, వాడికి ఏమి తోచిందో, "పెద్ద చేపా! పెద్ద చేపా! నన్ను మింగెయ్యరాదా?" అని అరిచాడు. వెంటనే ఒక పెద్దచేప వచ్చి, వాణ్ణి నోట కరుచుకుంది. "పెద్ద చేపా! పెద్దచేపా! నన్ను మాత్రం నమలకుసుమా. ఒక్కసారే మింగెయ్యి దయచేసి!" అని బ్రతిమాలాడు. పోనీలే పాపం అనుకుని, పెద్దచేప అలాగే మెల్లగా వాణ్ణి గుటుక్కున మింగేసింది.

పాపం, ఇంటి దగ్గర అక్కకు చిట్టితమ్ముడు ఎక్కడికి వెళ్లిందీ, ఏమయిందీ ఎవరు చెపుతారు? తమ్ముడెంతకీ తిరిగి రాకపోవడంతో అలాగే ఇంట్లో ఒక్కతే బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతూంది. ఒకరోజున, నాలుగు చేపలైనా పట్టుకొద్దాం అని అడవికి బయలుదేరింది. సరాసరి చెరువు గట్టుకి వెళ్ళి నీళ్ళలో గాలం వేసింది.

చర్మపు బాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, వివ క్రిమి నాశినియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కేబిస్, పొంటిమలు, తామర, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పని చేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధికెక్కినది,

"రమణీస్ బేబీ గ్రైప్"




తయారుచేయువారు:

దీ సౌత్ ఇండియన్

మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు:

సీతారాము జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), భ్రాంచాయి. తెంగుటూరుపేట.

పెద్దచేప కడుపులో ఉన్న కుర్రవాడు అది చూసి, "పెద్దచేపా! పెద్దచేపా! ఇంకా చూస్తావేమి? పదపద! ఆ ఎరను నోట కరుచుకో!" అని ప్రోత్సహించాడు. పెద్దచేప గాలానికి తగుల్కుంది. అక్క ఎలాగో ఆ చేపని ఇంటికిచేరవేసి, కొయ్యడం మొదలు పెట్టేసరికి, "జాగ్రత్త అక్కా! జాగ్రత్త! నన్ను కూడా కోసేస్తావేమోసుమా!" అన్నాడు, చేప కడుపులో ఉన్న చిట్టితమ్ముడు, ముద్దులతమ్ముడి గొంతు మళ్ళీ వినిపించడంతో అక్కకు పట్టరానంత ఆనందం కలిగింది. తమ్ముణ్ణి బయటికి తీసి, ప్రేమతో కావిలించుకుని ముద్దు పెట్టుకుంది. ఇన్నాళ్లకి మళ్ళీ అక్కాతమ్ముడూ కలిసి కులాసాగా కబుర్లుచెప్పుకుంటూ అన్నాలు తిన్నారు.

తిళ్లూతిప్పలూ అయిన తర్వాత ఆ కుర్రవాడు బయట ఉన్న అడవిలోకి వెళ్లేసరికి, (అంతకాలం చేప కడుపులో ఉండటంచేత నవనీతం లాగ తయారయిన) అతని చర్మం తీక్షణమైన సూర్యరశ్మికి కమిలిపోయి ఎంతో బాధకలిగింది. దాంతో వాడికి సూర్యుడిమీద అమితమైన కోపం వచ్చింది. తక్షణం అక్కదగ్గిరికి వెళ్లి, "అక్కా! అక్కా! నాకు కొంచెం ఉన్ని తెచ్చిపెడతావా?" అన్నాడు.

అక్క తెచ్చిపెట్టిన ఉన్ని పేని, ఒక వల తయారుచేశాడు. వెంటనే పోయి అడవిలో ఒకచోట ఆ వల పన్నివచ్చాడు. మర్నాడు అసలు సూర్యుడు ఉదయించనే లేదు. "తమ్ముడూ! నువ్వేదో చెడ్డపని చేసినట్టున్నావే!" అంది అక్క.


# ఇప్పుడు మెక్లీన్సు

## యింతకు ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును




గొప్పవార్త! మీ పళ్లు ఇంతకుమునుపుకన్న శుభ్రముగాను, తెల్లగాను చేయుటకు మెక్లీన్సులో క్రొత్తపదార్థము చేర్పబడినది. అంటే ఇంకా ఆరోగ్యవంతముగ కూడ చేయబడ్డది. మెక్లీన్సువాడి మీ పళ్లు ఎంత తెల్లబడ్డవో చూడగలరు.

## మెక్లీన్సుతో తెలుపుచేయబడిన పళ్లు

### చాలా ఆరోగ్యవంతమైనవి - దంతక్షయము నుండి సురక్షితము

మీపళ్లను మెక్లీన్సుతో తోముకొండి. మొదట చల్లగాను, ఆనందదాయకమైన సువాసన మీరుచవిచూచెదరు తరువాత మీ పళ్లు ఎంత తెల్లగానున్నవో చూడండి. దీనివల్ల మీ పళ్లు పూర్తిగా శుభ్రపడినవన్న సంగతి తెలుపుడి అవుతుంది.

మీ పళ్లు మీద ఏర్పడు జారుపొరలో "లైపొయిడ్స్" అను పదార్థము ఉంటుంది. ఈ "లైపొయిడ్స్" ఎప్పటికప్పుడు తీసివేయకపోయిన, దీనిలోని ఆమ్లములు పళ్ల మీద ఉండే ఎనామిల్‌ను తినివేసి క్షీణదశ మొదలుపెట్టించును. "లైపొయిడ్స్‌ను" తప్పక కరిగించివేయాలి. మెక్లీన్సులో ఉండే ప్రత్యేక "లైపొయిడ్-సాల్వెంటు" "లైపొయిడ్స్"ను బహుసున్నితముగాను... సురక్షితముగాను... శీఘ్రముగాను తొలగించును. అదే పళ్లక్షీణతను అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది.

మెక్లీన్సు పెరాక్సైడు టూత్‌పేస్టునే ప్రతిదినము ఉదయము, రాత్రివాడి శుభ్రమైన ఆరోగ్యవంతమైన తెల్లని పళ్లను కలిగియుండండి.




మెక్లీన్సు పళ్లను అతిశుభ్రముగా పరిశుభ్రపరుచును.

MTY 43 TEL

ఇటీవలి ఫిలిం న్యూస్ మరియు సంగీతము గల మెక్లీన్స్ ఫిల్మి రివ్యూ ప్రోగ్రామును రేడియో సిలోన్ 41 మీటర్లమీద ప్రతిసోమవారమున్ను రాత్రి 8½ గంటలనుండి 9 గంటలవరకు వినుడు.

(పొదుపు చేసే)
తల్లికి...



## మన్నిక ముఖ్యం

పశి బిడ్డలకు కావలసిన రకాలన్నీ చేనేత బట్టలలో ఉన్నాయి. అ పశి మనస్సులను సంతోషపెట్టే అందమైన రంగులకు తోడు ఇవి ఎక్కువ కాలం మన్నుతాయి. నీటిలో ఉతకవచ్చు కూడా. నిపుణులైన పనివారు చేతితో నేసిన బట్టలు. రకము శ్రేష్ఠము. మరియు అవి అతి చౌక.

**చేనేత**
బట్టలు

ALL INDIA HANDLOOM BOARD

వెలకు తగినవి, రంగులకు, నేతకు నమూనాలకు పారితోషికమును పొందినవి.

అల్ ఇండియా హేండ్ లూమ్ బోర్డ్,
షాహిబాగ్ హౌస్, విట్టెట్ రోడ్, బాలార్డ్ ఎస్టేట్, బొంబాయి-1

DA 56/220 TG

# అక్కా-తమ్ముడు

"లేదక్కా! నేను సూర్యుణ్ణి పట్టటానికి నిన్న సాయంకాలం ఒక పొదలో వల పన్ని వచ్చాను. ఏం జరిగిందో చూసి వస్తానుండు," అన్నాడు. అక్కడికి పోయి చూసేసరికి సూర్యుడు ఆ వలలో చిక్కుకుని, చేసేదిలేక అలాగే ఆ పొదలోనే ఉండిపోయాడు. ఎలాగైనా సూర్యుణ్ణి బయటికి లాగాలని ఆ కుర్రవాడెంతో ప్రయత్నించాడు. కాని, ఆ సూర్యుడు మండుతూన్న నిప్పుగుండులాగ ఉండటంవల్ల సాధ్యం కాలేదు. ఆ వలను కొరికి వేయగల పురుగుల్ని తెచ్చి ఆ పొదలో వేశాడు. లాభం లేకపోయింది. చాలా ఎలికల్ని తెచ్చి ఆ పొదలో విడిచిపెట్టాడు. అదీ లాభించలేదు. చివరికి ఒక మంచు ఎలుగుబంటిని తెచ్చి ఆ పొదలో వదిలాడు. అది ఆ వలనంతటినీ కొరికేసింది.

వెంటనే సూర్యుడు ఆకాశం మీదికి వెళ్ళిపోయాడు. కాని సూర్యుడి వేడివల్ల ఆ ఎలుగుబంటి కళ్లు మాడిపోయినయి. అప్పటి నుంచీ, మంచుఎలుగుబంటి కళ్లు సరిగ్గా కనపడని గుడ్డిమాలోకం అయింది. పాపం ఇప్పటికీ అది అలాగే అవస్థపడుతోంది. ★

**అధైర్యపడవద్దు**

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉంకుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టరు రత్నంసన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాద్-2.
(దక్కన్)